ముఖ్యమంత్రి అసమర్థతతోనే ప్రశ్నపత్రాల లీకేజీ..

- సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలి - నీళ్లు, నిధులు నియామకాల కోసం ప్రాణ త్యాగాలు - మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త:సీఎం కేసీఆర్ అసమర్థత, అవినీతి వల్లే ఎంతో సమర్థవంతంగా నిర్వహించాల్సిన పరీక్షల ప్రశ్న పత్రాలు లీకేజీలు కావడంతో వేలాది మంది నిరుద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని అసమర్థ సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో 369 మంది పోలీసుల తుటాలకు బలయ్యారని, అనంతరం జరిగిన మలిదశ ఉద్యమంలో వేలాది మంది నీళ్లు, నిధులు, నియామకాల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ అమరవీరుల త్యాగాలను పక్కన పెట్టి దోచుకోవడం దాచుకోవడం ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రుల అవినీతి అక్రమాలకు సంబంధించిన చిట్టా ఈడీ వద్ద ఉందని, వెంటనే వారిపై విచారణ నిర్వహించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిన బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. విలేకరుల సమావేశంలో నాయకులు డాక్టర్ నాగం శశిధర్‌రెడ్డి, అర్థం రవి, సుమిత్ర, బాలగౌడ్, పాండు తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో
మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎకోపార్కు పనులను సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : నగరవాసులు గత రెండేళ్లుగా ఎదురుచూస్తున్న ఎక్లాస్‌పూర్ పార్కు త్వరలో సందర్శకులకు అందుబాటులోకి తెచ్చే క్రమంలో పార్కు పనులను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సందర్శించి వివరాలు తెలుసుకుని తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. పార్కు పనులను 2019లో మొదలుపెట్టి,ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి చర్యలను పర్యవేక్షించారు. జిల్లా అటవిశాఖ అధికారులు, వారి సిబ్బంది ఇక్కడ ఏర్పాటు చేసిన కంచె నిర్మాణం, పగోడాలు,రహదారి వనాలు, ఇతర థీమ్ పార్కుల ఏర్పాటును వివరించారు. అంతేకాకుండా వన్య ప్రాణులకు నీటిని అందిస్తూ,మృత్తిక సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన పర్కో లేశన్ టాంక్‌లు, సోలార్ బోర్‌వెల్ వంటి పనులను వివరించారు. సందర్శకులను అనుసరించి పార్కు అభివృద్ధి పనులు ఉంటాయని, సామాన్య సందర్శకులకు ఆహ్లాదకరమైన నక్షత్రవనం, రాశివనం, కార్తికవనం వంటి థీమ్‌పార్కులు, అంపి థియేటర్స్, విద్యార్థులకు, పౌరులకు తగిన పర్యావరణ అవగాహన కల్పించేందుకు ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ ఇంకా ఇతర అటవి అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. అలాగే త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవిశాఖ అధికారి వీణవాణి, రేంజ్ ఆఫీసర్ నారాయణరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎకోపార్కును సందర్శిస్తున్న కలెక్టర్

గృహ నిర్మాణానికి రూ.5లక్షలు..

రూ.500 లకు వంట గ్యాస్..ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ..

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో మాజీ మంత్రి చిన్నారెడ్డి..

పెద్దమందడి,మార్చి 16 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాపీ, వంట గ్యాస్ రూ.500 లకే ఇస్తామని మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి తెలిపారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా ఆయన మండలంలో యాత్ర నిర్వహించారు. పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో యాత్రలో డా.జి.చిన్నారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. పాదయాత్ర సందర్భంగా గురువారం జగత్పల్లి, మనిగిళ్ల, పెద్దమందడి, మోజర్ల, చిల్కబోనిపల్లి గ్రామాల్లో యాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అది ప్రజా ప్రభుత్వమని, ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ, నిత్యవసర ధరలపై నియంత్రణ చేస్తామని ఆయన పేర్కొన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 20మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా మత్స్యకార కమిటీ అధ్యక్షుడు యాదయ్య, జిల్లా నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం.దేవన్న యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి రోహిత్, జిల్లెల ప్రవీణ్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మణ్యం, మండల ప్రదాన కార్యదర్శి హతిక్, పెద్దమందడి మాజీ సర్పంచఖ శ్రీనివాసులు, ఘణపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు క్యామ బాలరాజు, కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శేఖర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జి.రాజు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి

ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు:ఎమ్మెల్యే

కల్వకుర్తి,మార్చి 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామానికి చెందిన శ్రీశైలమ్మకు రూ.12వేలు, మల్లమ్మకు రూ.14వేలు, అనితకు రూ.14వేలు, భావనకు రూ.17వేలు, లింగసానిపల్లి గ్రామానికి చెందిన పా ర్వతమ్మకు రూ.44వేలు, నీలాంబర్ రావుకు రూ.60వేలు, నసీమాబేగంకు రూ.17,500లు, జేపీనగర్‌కు చెందిన దేవులికి రూ.22, 500లు, గోపాల్‌కు రూ.36వేలు, రాజేశ్వరికి రూ.20,500లు, మార్చాల గ్రామానికి చెందిన రే ణుకకు రూ.43వేలు, తిమ్మరాశిపల్లికి చెందిన శ్రీనివాసాచారికి రూ.24,500లు,జంగారెడ్డిపల్లి బుచ్చయ్యకు రూ.16వేలు, వెల్దండ మండలం నెమలిగుండుతాండకు చెందిన రాంచందర్‌కు రూ. 5వేలు, అల్లంతోట బావి తాండ గోపిసింగ్‌కు రూ.28వేలు, పెరుమళ్ల గుట్ట తాండ రాంలీకి రూ. 18వేలు, గన్నెబాగు తాండ నిర్మలకు రూ.40వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్యాంప్ కార్యాలయంలో బాధితులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ము ఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరు ను ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రత్యేక రాష్ట్రంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు.కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వపథకాలు చేరేలా కృషిచేయాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అంధత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు : జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : అంధత్వాన్ని నివారించేందుకే కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, నిబంధనల మేరకు కంటి పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో అల్ ఫల స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా కంటి సమస్యలతో బాధపడుతున్నారని, దాన్ని దూరంచేయాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం రెండోవిడత కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.వంద రోజుల కార్యక్ర మంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం9గం.ల నుంచి సాయంత్రం 4గ.లవరకు ఖచ్చితంగా క్యాంప్‌లో సిబ్బంది అందరు ఉండాల న్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు సలహాలు, సూచనలు చేశారు. కంటి శిబారానికి వచ్చిన వారి వివరాల నమోదు, పరీక్షల నిర్వహణ, తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. పరీక్షలు చేయించుకునే వారికి అన్ని సౌకర్యా లు కల్పించాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు ఎంతమందిని స్క్రీనింగ్ చేశారు. ఎంతమందికి రీడింగ్ గ్లాసులు ఇచ్చారనే వివరాలు కనుక్కున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.రామ్ మనోహర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సునిత, వార్డు కౌన్సిలర్ అమీరొద్దిన్, డాక్టర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్

భవిష్యత్తులో మరింత అభివృద్ధి..!

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ సారిక టౌన్‌షిప్, పోతుల మడుగు టౌన్‌షిప్‌ల ప్లాట్లకు బహిరంగ వేలం

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : సారిక టౌన్‌షిప్, పోతులమడుగు టౌన్‌షిప్‌లు రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాదం రామస్వామి ఆడిటోరియంలో అమిస్తాపూర్ వద్దనున్న సారిక టౌన్‌షిప్ అలాగే భూత్పూర్ మండలం పోతులమడుగు టౌన్‌షిప్‌లలోని ఖాళీ ప్లాట్‌లకు నిర్వహించిన బహిరంగ వేలం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రెండు టౌన్‌షిప్‌లలోని లేఔట్లు,హెచ్ఎండిఎ, మహబూబ్‌నగర్ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ రెండు టౌన్‌షిప్‌లలో ప్లాట్లు తీసుకున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా ఈ రెండు టౌన్‌షిప్‌లు అనతి కాలంలోనే బాగా అభివృద్ధి అయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కూతవేటు దూరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, 44వ జాతీయ రహదారి ఉండడం, అదేవిదంగా ధరలు కూడా అందరికి ఆమోదయోగ్యంగా ఉన్నాయని, అందువల్ల మహబూబ్‌నగర్ పట్టణంతో పాటు, చుట్టుపక్కల వాళ్లు కూడా ఈ బహిరంగ వేలంలో పాల్గొని ప్లాట్లను తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఎవరైనా ప్లాట్ మెత్తాన్ని చెల్లించలేనట్లయితే బ్యాంక్ లోన్ కూడా తీసుకోవచ్చని, బ్యాంకులు కూడా ముందుకు వచ్చి లోన్లు ఇచ్చేందుకు బహిరంగ వేలం దగ్గరే ఉన్నారని ఆయన తెలిపారు. సారిక టౌన్‌షిప్‌తో పాటు, పోతులమడుగు ట్రాన్సిప్‌లలో తాగునీరు. రహదారులు, విద్యుత్ వంటి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు గృహనిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైద్యం భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 16,17,18తేదీలలో సారిక టౌన్‌షిప్, పోతులమడుగు టౌన్‌షిప్‌లలోని ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సారిక టౌన్‌షిప్‌లో మిగిలిపోయిన 96 ప్లాట్లు, పోతులమడుగు టౌన్‌షిప్‌లోని 160ప్లాట్లకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఇచ్చే రుణంపై ఎస్‌బిఐ నుండి విశ్వనాథం వివరించగా, ఈ కార్యక్రమంలో హన్వాడ తహసిల్దార్ బక్కా శ్రీనిఆసులు, నవాబ్‌పేట తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏఒ శంకర్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.రవినాయక్

చేతికొచ్చిన పంట వర్షార్పణం..

గురువారం కురిసిన అకాల వర్షాలతో గద్వాల మార్కెట్ యార్డులో రైతులు తీసుకువచ్చి వేరుశనగ పంట తడిసి ముద్దయింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

గద్వాల ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త

మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుందాం..

గద్వాల ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని మదర్సా ఏ దారుల్ ఉలూమ్ రషీదియా పేరెల్లి స్ట్రీట్‌లో హిఫ్స్ హఫిజ్‌లుగా విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మతపెద్దలు, మున్సిపల్ ఛైర్మన్‌కు, ఎమ్మెల్యేకు మారుడు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో ముస్లిం మైనార్టీ సోదరులకు పెద్దపీట వేయడం జరిగిందని,అన్ని వర్గాల మతాలతో సమానంగా ముస్లిం మతాన్ని కూడా అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ముస్లిం మైనార్టీలను కేవలం ఓట్లువేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ విద్యార్థులు కూడా చదువుకోవాలని -మిగతా2లో..

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్

మునీరాబాద్ రైల్వేలైన్‌కు రాబోతున్న మహర్దశ..

- ఈ ఏడాది సాధారణ బడ్జెట్‌లో రైల్వేలైన్‌కు రూ.345 కోట్లు కెటాయింపు

- గత ఏడాదితో పోల్చుకొంటే రూ.56కోట్లు అధికం - ఆనందంలో ప్రయాణికులు

దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త:మహబూబ్‌నగర్-మునీరాబాద్ రైల్వేలైన్‌కు మహర్దశ రాబోతుంది.ఈ ఏడాది సాధారణ బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్‌కు రూ.345 కోట్లు కెటాయించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్‌కు ఈ నిధులను కెటాయించడం జరిగింది.మహబూబ్‌నగర్ నుండి మునీరాబాద్ వరకు 244 కిలోమీటర్ల మేర ఈ రైల్వేలైన్ ఉంది.ఈ రైల్వేలైన్‌ను 1997-98లో ఆమోదముద్ర అభించింది. రూ.1723 కోట్ల అంచనా వ్యయంతో ఈ రైల్వేలైన్ చేపట్టడం జరిగింది. ప్రస్తుత ం ఈ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.ఈ రైల్వేలైన్‌కు గత ఏడాది బడ్జెట్‌లో రూ.289 కోట్లను మంజూరు చేశారు. ప్రసుత్తం ఈ ఏడాది రూ.345 కోట్లు కెటాయించారు.అయితే గత ఏడాదితో పోల్చుకొంటే ఈ ఏడాది రూ.56కోట్లు అధికంగా ఈ రైల్వేలైన్‌కు కెటాయించడం జరిగింది. దీంతో ప్రయాణికులు, ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఈ నిధుల కెటాయింపుతో పనులు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.మహబూబ్‌నగర్ నుండి మక్తల్ వరకు పలు పనులతో పాటు రైల్వే అండర్ వంతెన నిర్మాణాన్ని చేపట్టారు.దేవరకద్ర-కృష్ణా వరకు దాదాపు 60 కిలోమీటర్ల పనులు కూడ పూర్తయ్యాయి.కరోన కన్న ముందు ఈ మార్గంలో జక్లేర్ వరకు ప్యాసింజర్ రైలు వెళ్ళేది. కరోన తర్వాత ఈ మార్గంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మాత్రం గూడ్స్ రైళ్ళ రాకపోకలు కొనసాగుతున్నాయి.

2017 నుండి నిధుల కెటాయింపు ఇలా.. మహబూబ్‌నగర్-మునీరాబాద్ రైల్వేలైన్‌కు గత 6ఏళ్ళుగా నిధుల కెటాయింపు ఈ విధంగా ఉంది. 2017-18లో రూ.300కోట్ల నిధులను కెటాయించారు.అలాగే 2018-19లో రూ.275, 2019-20లో రూ.275, 2020-21లో రూ.240కోట్లు, 2021-22లో రూ.149 కోట్లు, 2022-23లో రూ.289కోట్లు, 2023-24లో రూ.345 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

హత్యా.. ప్రమాదమా..?

జడ్చర్ల శ్రీకర బేకరీలో సెక్యూరిటీ గార్డు మృతిపై అనుమానాలు

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : జడ్చర్ల పట్టణంలో ఇటీవలే నూతనంగా ప్రారంభమైన శ్రీకార రెస్టారెంట్ బేకరీలో సెక్యూరిటీ గార్డ్ మృతిపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల పట్టణంలో గత గురువారం నూతనంగా ప్రారంభించిన శ్రీకర బేకరీ అండ్ రెస్టారెంట్‌లో ఇటీవల ఒక్కరోజు -మిగతా2లో..

నారాయణ (ఫైల్)

నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలి..

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ కె.సృజన

సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ

సమీక్షకు హాజరైన పోలీస్ సిబ్బంది

గద్వాల ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : జిల్లాలో నమోదవుతున్న ఆయా కేసులలో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, అందుకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ కె. సృజన పోలీస్ అధికారులకు తెలియజేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, యువ్ ఐ కేసులను అడిగి పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తమ పరిధిలో జరిగే నేరాలలో పకడ్బందీగా విచారణ చేసి నిందితులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతికేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకుని పకడ్బందీగా విచారణ చేపట్టాలని, పార్ట్ 1, పార్ట్ 2 స్టేట్‌మెంట్ రికార్డు, సీడిఎఫ్ ఫిల్ చేయుట, ఫొటోస్, ప్రాపర్టీ సీజ్, నిందితుల వివరాలు ఎంట్రీ చేయుట, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఫిల్ చేయుట తదితర అంశాలపై ఆయా కేసులలో ఫైల్‌లను పరిశీలించి ఎస్‌హెచ్ఓలకు తగు సూచనలు చేశారు. ప్రస్తుత కాలంలో ప్రజలు రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారు. అందుకు వారికి రోడ్డు నియమాలు,రోడ్డు సేఫ్టీ గురించి కళాబృందం ద్వారా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన హాట్‌స్పాట్స్‌లలో ప్రమాదాలు జరగకుండా ఆర్‌అండ్‌బి వారితో మాట్లాడి అవసరమైన సిగ్నల్, ఇతర మార్పులు చేర్పులు చేపట్టాలని సూచించారు. ఎస్సైలు తప్పని సరిగా గ్రామాలను సందర్శించాలని, ప్రతి శనివారం పరేడ్ నిర్వహించి సిబ్బందితో మీటింగ్స్ ఏర్పాటు చేసి విధుల పట్ల ఎలా ముందుకు వెళ్లాలో సూచనలు చేయాలని అన్నారు.ప్రతీవారం కమ్యూనిటి కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లలో ఉన్న అబాండెడ్ వాహనాలను వేలానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్నకేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని ఆదేశించారు. ఈఓలు ఎవరు కూడా పెండింగ్‌లో ఉంచుకోవద్దని, ఆయా వర్టికల్‌కు సంబంధించి సిబ్బంది పనితీరును రోజు వారిగా సమీక్షించుకోవాలని ఎస్సైలకు సూచించారు. ప్రాపర్టీ నేరాలపై నిఘా ఉంచి దృష్టిసారించాలని అన్నారు. నేరాల నియంత్రణలో చేదనలో సిసి కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని, ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ వాహనాలను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ వాహన డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు మెకానిజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్‌బోర్డ్స్‌పై పూర్తి అవాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించడంతో పాటు తరచు వాహనాల ఫిట్నెస్‌ను తనిఖీ చేయాలని ఎంటిఆర్ఐ నగేష్‌కి సూచించారు. ఈనెలసమీక్షా సమావేశంలో డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, కార్యాలయ ఎఒ సతీష్‌కుమార్, సాయుధదళ డీఎస్పీ ఇమ్మాయేల్, ఎస్పీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, గద్వాల సిఐ చంద్రశేఖర్, అలంపూర్ సిఐ సూర్యనాయక్, జిల్లాలోని అన్నిపోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డిసిఆర్బీ, సిబ్బంది, ఐటిసెల్ సిబ్బంది ఉన్నారు.

వెనుకబడిన మన ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకుందాం...

-ఎంజీ తాండలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త:రాజధానికి అతికొద్ది దూరంలో ఉన్న కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అమడదూరంలో ఉందని, మనమందరం కలిసి కట్టుగా ఉండి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎంజీ తాండ గ్రామ పంచాయతీలో గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. తండాకు విచ్చేసిన రాఘవేందర్‌రెడ్డికి గిరిజన సోదరులు అపూర్వ స్వాగతం పలికారు. తండాలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండాలో నెలకొన్న సమస్యలను రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తండా వాసులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నప్పుడు ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ రోజు ఈ స్థాయికి వచ్చాయని, కష్టలు ఉన్నాయని వెనుకడుగు వేయకుండా ముందుకొచ్చినప్పుడే మన దరికి చేరుతాయని, మనందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధిని సాధించుకుందామన్నారు. తండా వాసుల కోరిక మేరకు ఆంజనేయస్వామి ఆలయ పున:నిర్మాణం, వాటర్ ఫిల్టర్

రాఘవేందర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న తండా వాసులు

సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన సోదరులు రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కాడురాంనాయక్, శంకర్‌నాయక్, పంతులనాయక్, రఘునాయక్, సుధీర్, రేఖ్యానాయక్, దేశ్యానాయక్, రాందాస్, బావోజీతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

బొడ్రాయి పున:ప్రతిష్ట పూజల్లో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి..

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో బొడ్రాయి పున: ప్రతిష్ట పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం చండీహోమం, ధాన్యధివాసం పూజల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయాల్లో గ్రామ దేవతలను పూజించుకోవడం మన దైనందిక జీవితంలో ఒక భాగం, నిత్య పూజల వల్ల మన గ్రామంతో పాటు ప్రజలందరు సుఖ సంతోషాలతో వెదజల్లుతున్నారన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, విజయడైరీ చైర్మన్ కొండలుయాదవ్, నాయకులు వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, భీముడు, నర్సింహ్మ, చాంద్‌పాష తో పౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం

మూసాపేట,మార్చి 16 ప్రభాతవార్త : మూసాపేట మండల పరిధిలోని నిజలాపూర్ తిమ్మాపూర్ గ్రామాల్లో గురువారం గడప గపడకు కాంగ్రెస్‌హాత్ సేహాత్ జోడోయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నిజలాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుని, గ్రామ అభివృద్ధిని మరిచిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అని ఎమ్మెల్యే తీరుపై ఫైర్ అయిన జిఎంఆర్ నిజలాపూర్ గ్రామంలో పడకేసిన అభివృద్ధి గ్రామవైపు తొంగిచూడని ఎమ్మెల్యే గ్రామంలో పూర్తిస్థాయిలో పేదలకు అందని డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇండ్ల పేరుతో లక్ష, రెండు లక్షలు వసూలు చేసి డబ్బులు ఇచ్చిన వారికి ఇండ్లు ఇచ్చి నిజమైన అర్హులకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉంటూ ప్రజలకు సేవ చేయాల్సిన స్థానిక ఎమ్మెల్యే తన ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకుని కాంట్రాక్టర్‌గా మారి నియోజకవర్గంలోని వాగుల్లో ఇసుక, చెరువుల్లో మట్టిని, అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతూ ప్రజాసంపద దోచుకుంటూ స్థానిక ఎమ్మెల్యే దేవరకద్ర నియోజకవర్గ ఆదానిగా ఎదిగారని తెలిపారు. రానున్న ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ఇంటి నిర్మాణానికి కోసం రూ. 5 లక్షలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచితవైద్యం ఇంట్లో ఇద్దరికి కనీస పెన్షన్ రూ. 5 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హాత్ సే హాత్ జోడో యాత్రలో గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ కీలక హామీలను ప్రజలకు వివరించారు. ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను రాహుల్‌గాంధి సందేశాన్ని గడపగడపకు చేరవేసే ఉద్దేశంతో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు భరించామని తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ ప్రశాంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టిశేఖర్, అడ్డాకుల మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపిటిసి సిజి గోవర్ధన్, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిఎంఆర్

ప్రశాంతంగా ద్వితీయ సంవత్సర పరీక్షలు..

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త:మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 133 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హజరు కాగా 131 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మోడల్ పాఠశాలలో 85 మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హజరు కాగా 83 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సీఎస్‌లు విజయలక్ష్మి, పుష్పలతలు తెలిపారు.

జోడోయాత్రలో కొండ ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో గురువారం జరిగిన కాంగ్రేస్ హాత్ సే హాత్ జోడో యాత్రలో దేవ´కద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి తో కలసి ఆయన ఆయా గ్రామాలలో పర్యటించారు. ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకొన్నారు. వారికి పలు హామీలను ఇచ్చారు. కాంగ్రేస్ పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రజలకు ప్రశాంత్‌రెడ్డి వివరించారు.

పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త:వలసల నివారణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని రోజు వారి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో వన నర్సరీలు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్‌లను సందర్శించారు. కేస్లే తాండల్లో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి కూలీలతో మాట్లాడారు. దినసరి వేతనం రూ.250వచ్చే విధంగా పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. వన నర్సరీల్లో పెంచే మొక్కలను హరితహారానికి సిద్ధం చేయాలని, ఆశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. వేసవి కాలం దృష్ట్యా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌జీ, పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా విద్యాధికారి

ఇటిక్యాల,మార్చి16 ప్రభాతవార్త:మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్ ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని పదవ పటాలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వతరగతి పరీక్షలకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలు మధ్యాహ్న భోజనం అలాగే మన ఊరు మనబడి పథకం కింద అక్కడ జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు చేశారు. అనంతరం కస్తూర్భా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మధ్యలో ఉన్న నీటి గుంతను పరిశీలించి దాన్ని మూసివేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అలాగే అందరు విద్యార్థులకు 10/10 జిపిఎ వచ్చేలాగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం, తాగునీటి సౌకర్యం,పరిసరాలు,మరుగుదొడ్లను పరిశీలించారు. వీరివెంట మండల విద్యాధికారి రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కెటిదొడ్డి,మార్చి 16 ప్రభాతవార్త : మండల తహసిల్దార్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూం లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని సంవత్సరాలుగా వివిధ దినపత్రికలలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు గురువారం తహసిల్దార్ సుందర్‌రాజుకు వినతి పత్రం సమర్పించారు. తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేసిన ప్రకారం వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్లాట్లు ఇచ్చే విధంగా చూస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కె. రవిప్రకాష్, శివాజీ, రవాబాబు, ఉసేన్, విష్ణుచిత్తుడు, మల్లేష్‌గౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న అచ్చంపేట బిజెపి నేత దేవని సతీష్ మాదిగ

లింగాల,మార్చి 16 ప్రభాతవార్త : దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అచ్చంపేట బిజెపి నేత దేవని సతీష్ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్నింగ్ వాక్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె నిరంజన్ కుమారుడు పల్లె బాలయ్య గతకొద్ది రోజుల క్రితం మృతిచెందారు.అక్కడికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మండల కేంద్రంలోని బోయ పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అంజేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి, నలేశ్వరం,ఉపాధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణుచారి, శక్తికేంద్రం ఇంచార్జి మహేష్,ప్రధాన కార్యదర్శి యాదయ్య, హరితేజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేందర్‌రెడ్డి ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

కోయిల్‌కొండలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

కోయిల్‌కొండ,మార్చి 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గురువారం మండల గౌడసంఘం అధ్యక్షుడు వై. పవన్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షుడు వై.పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజా సంక్షేమంకోసం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజానీకానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని గౌడ సంఘంనేతలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు వై. రాజుగౌడ్, శ్రీనివాసులు, వై.భరత్,రాఘవేందర్‌గౌడ్,సత్యనారాయణగౌడ్, బాలు,ప్రతాప్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ,మార్చి 16 ప్రభాతవార్త : నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోయిల్‌కొండ సర్పంచ్ బి. కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అంకిళ్ల గ్రామపంచాయతీలో గల మొర్రోనితండా, బొటానాయక్ తండాలో బిఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ గావిస్తారని తెలిపారు. అనంతరం జమాల్‌పూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అక్కడి నుండి మోదీపూర్ గ్రామంలో వెంకటేశ్వరస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొని స్వయంభూగా వెలసిన ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన సూచించారు.

హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌ను కలసిన పవన్‌కుమార్‌రెడ్డి

దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త: హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయను గురువారం దేవరకద్ర మండలం డోకూర్ కు చెందిన బిజేపి పాలమూర్ పార్లమెంట్ కప్వీనర్ డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భం గా జిల్లాలోని పార్టీ పరిస్థితిని దత్తాత్రేయకు ఆయన వివరించారు.అనంతరం బండారు దత్తాత్రేయకు పవన్‌కుమార్‌రెడ్డి జ్ఞాపికను అందజేశారు.

ఈ నెల 18న బ్యాంక్ లోక్ అదాలత్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: ఈ నెల 18వ తేదీన బ్యాంక్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. సబిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటలకు స్థా నిక సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఆవరణలో యూనియన్ బ్యాంక్, ఇతర బ్యాంక్‌ల లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన కక్షిదారులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఇరువురు కక్షిదారులకు అమోదయోగ్యమైన మార్గంలో కేసు పరిష్కరించుకోవచ్చునని ఆమె తెలిపారు.

రైతు కుటుంబాలకు అండగా నిలుస్తా...

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త:రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మృతి చెందిన రైతు కుటుంబాలను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్నం పెట్టే రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని విచారం వ్యక్తం చేస్తూ తన వ్యక్తిగతంగా ఒక్కొ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

హత్యా.. ప్రమాదమా..?

మొదటి పేజీ తరువాయి భాగం...

సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించిన గద్వాల జిల్లా గట్టు మండలం అరగిద్ద గ్రామానికి చెందిన వడ్ల నారాయణ 45 హోటల్‌లోని రెండో అంతస్తులోని లేడీస్ బాత్రూంలో అనుమానాస్పదంగా కుళ్లిన దశలో నారాయణ మృతదేహం లభించింది. గత మూడు రోజులుగా లేడీస్ టాయిలెట్ చిలుకుపెట్టి ఉండడంతో మహిళలు ఎవరైనా టాయిలెట్‌కు పోయి ఉంటారని తాము బాత్రూం డోర్ తీయమని అడగలేదని నేడు బాత్రూంలో నుండి దుర్వాసన వస్తుండడంతో బాత్రూం గోడ పైకిఎక్కి చూడగా నారాయణ మృతదేహం కనిపించిందని దీంతో 100కు డయల్ చేయడంతో పోలీసులు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారని హోటల్ నిర్వాహకులు తెలిపారు. కాగా మూడు రోజులైనా సెక్యూరిటీ గార్డు కనిపించకుండా పోయిన హోటల్ నిర్వాహకులు ఆరా తీయకపోవడంపై పైగా మృతుడు వడ్ల నారాయణకు భార్య, కుటుంబం ఉన్న కూడా సెక్యూరిటీ గార్డుకు కుటుంబ సభ్యులు ఎవరు లేరని ఒంటరిగా ఉండడం వల్లే అతని గురించి అతని బంధువులు కూడా ఆరా తీయలేదని హోటల్ నిర్వాహకులు పొంతనలేని సమాధానం ఇస్తుండడంతో హోటల్ నిర్వాహకుల తీరుపై పలువురు అనుమానిస్తున్నారు. కుళ్లిన దశలో ఉన్న మృతదేహాన్ని మృతుడి బంధువులు రాకముందే మున్సిపల్ సిబ్బందిచే అక్కడినుండి తరలించడం హోటల్ నూతన భవనంలో 7 రోజులక్రితమే ప్రారంభం కావడంతో నారాయణది సహజ మరణమా? లేక హత్యనా? ప్రమాదమ? అని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.ఈ అనుమానాలకు హోటల్ ప్రారంభమై వారం రోజులు కూడా గడవకముందే ఇలాంటి ఘటన జరగడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుంది.ఘటన స్థలం వద్ద పంచనామా నిర్వహించి మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు నారాయణ కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ చేపడితే గాని వాస్తవాలు బయటికి తెలిసే అవకాశాలు ఉన్నాయి.

మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుందాం..

మొదటిపేజీ తరువాయి భాగం...

మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. మైనార్టీ సోదరులు విదేశాల్లో చదువుకోవడానికి వెళితే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహకంగా ఓవరసీస్ స్కాల ర్‌షిప్‌ల ద్వారా వారికి ఆర్థికంగా కూడా అండగా నిలవడం జరిగింది. కెసిఆర్ అన్ని మతాలను, కులాలను గౌరవిస్తూ హిందువుల పండగ దసరా బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ సందర్భంగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా మైనార్టీ సోదరులకు పవిత్రమైన విందు ఏర్పాటు చేసి బట్టల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మైనార్టీల కోసం అహర్నిశలు శ్రమించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేకంగా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా గద్వాల నియోజకవర్గంలోని కెసిఆర్ సహకారంతో షాదిఖానా భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో పవిత్రమైన రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. కాబట్టి ప్రతి ముస్లిం సోదరులు ఈ మాసంలో నిష్ట, నియమాలతో భక్తి శ్రద్ధలతో దీక్షలు పాటించి ప్రపంచ శాంతికి, ప్రశాంతంగా అభివృద్ధి వైపుగా ఉండే విధంగా ఆ అల్లాను ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మోబిన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీసాల పాషా, మన్సూర్, రెహమాన్, ఫయాజ్, అన్వర్, రిజ్వాన్, మోబిన్, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

గద్వాల ప్రతినిధి,మార్చి16 ప్రభాతవార్త :గట్టు మండలం అరగిద్ద గ్రామానికి చెందిన సాకలి జమ్మన్న సాయంత్రం వ్యవసాయ పొలంలో పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

యూడైస్‌పై శిక్షణ కార్యక్రమం

నారాయణపేట ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : జిల్లాలోని ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు యూడైస్‌పై గురువారం ఎమ్మార్సీ భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి డా. లియాఖత్ అలీ హాజరై మాట్లాడుతూ జిల్లాలోని అందరు ఈ శిక్షణ కార్యక్రమాన్ని అనుసరించి మండల స్థాయిలో పూర్తి వివరాలను పొందుర్చాల్సిన బాధ్యత మీపైఉందని మండల స్థాయిలో డాటాను సక్రమంగా నిర్వహించాలని దీనికనుగుణంగా విద్యార్థుల కు పాఠశాలల సరైన వసతులు వస్తాయని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఎఎంఒ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

-రూ.6324 ధర పలికిన కింటాల్ ఆముదాలు

దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 18 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6324 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6262 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

దేవరకద్రలో కురిసిన వర్షం



దేవరకద్ర,మార్చి 16 ప్రభాతవార్త: దేవరకద్రలో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉక్కపోతతో సతమతమైన ప్రజలు వర్షం రాకతో ఉపశమనం పొందారు.

పగలు ఎండ..రాత్రి చలి..

- జిల్లాలో విచిత్రవాతావరణం -అయోమయంలో ప్రజలు

దేవరకద్ర,మార్చి16 ప్రభాతవార్త: పగలంతా విపరితమైన ఎండలు..రాత్రికి తీవ్ర చలి...ఇది ప్రస్తుతం ఉన్న వాతావరణం పరిస్థితి..జిల్లాలో ఈ విధంగా విచిత్రవాతారణం నెలకొంది. దీ ంతో అసలు ఏమి జరుగుతుందోనని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మార్చినెల వచ్చిందంటే ఎండలు ప్రారంభమవుతాయి.చలి మాయమైపోతుంది.ప్రజలు ఎండలకు ఉక్కపోతతో సతమతమవుతుంటారు. అయితే ప్రస్తుతం వాతావరణంలో విచిత్ర మార్పులు కనిపిస్తున్నాయి ఎండలకు తగ్గట్లు రాతి వేళ చలి తీవ్రతకూడా బాగా ఉంటుంది. రాత్రి 10 అయిదంటే చలి ప్రారంభమవుతుంది. అలాగే ఉదయం 11 అయితే చాలు ఎండల తీవ్రత చాలా ఉంటుంది. కామునిపౌర్ణమికి చలి కాముని బూడిదలో కలిసిపోతుందంటారు.కాని కామునిపౌర్ణమి వెళ్ళి దాదాపు 10 రోజులవుతున్న చలి పోవడంలేదు.ఎండలకు తోడు చలి ఉంటుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.కాలం గాని కాలంలో చలి ఉంటుండటంతో ప్రజలు ఏమి జరుగుతుందోనని ఓ పక్క అందోళనకు గురవుతున్నారు. ఇదిఇలా ఉండగా దేవరకద్రలో గత రెండు రోజులుగా వాతావరణం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురు గాలులు వీస్తున్నాయి.

దేవరకద్రలో మధ్యాహ్నంవేళ నిర్

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

పెబ్బేరు,మార్చి16 ప్రభాతవార్త: కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు, రైతు సంఘాల ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండల సదస్సు శాంతాబాయి అధ్యక్షతన జరిగింది. ఈ ప్రజా సంఘాల సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు, సీఐటీయు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి, పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో బీజేపీ పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం రంగ సంస్థ లన్నీ ప్రైవేటీకరించి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని అన్నారు. అసంఘటిత రంగంలో, అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ బేసిక్ మీద పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అనేక దఫాలుగా ఆందోళన పోరాటాలు చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిమ్మ కుతేత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యో గాలు యువతీ, యువకులకు కల్పిస్తానని చేసిన వాగ్దానం అమలుకు నోచుకో కపోవడం లేదని, 2022 సంవత్సరం వరకే దేశమంతట గుడిసెల్లో నివాసం

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు

ఉంటున్న పేదలకు ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని చెప్పిన వాగ్దానాలు నీటి మూటగానే నిలిచిపోయిందని. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం చట్టాన్ని తెస్తానని చెప్పి రెండు సంవత్సరాలు పూర్తయిన చట్టం తీసుకురావడం లేదని ఎద్దేవ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధిహామీ చట్టానికి నిధులను కేటాయింపులు, గత సంవత్సరం కంటే తగ్గింపులు చేయడం జరిగిందని అన్నారు. దీని మూలంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి పని దినాలు తగ్గిపోయాయని, వ్యవసాయ కూలీలు తిరిగి వలసల బాటలు పట్టాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడిందని అన్నారు. దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ గ్రామ గ్రామాన ఇంటింటి ప్రచారం చేస్తూ బీజేపీ యొక్క మతత్వ కులతత్వ విధా నాల పోకడల వలన లౌకికతత్వానికి పెను ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. బీజేపీ పాలిత కేంద్ర ప్రభుత్వం యొక్క విధానాలు ఇంటింటికి ప్రచారం చేస్తూ మార్చి 18వ తేదీ నుండి మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేయిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు లక్ష్మన్న, ఆశ వర్కర్స్ మండల అధనయక్షురాలు కల్పన,శ్రీలతచ పుష్పలత, అంగన్వాడీయూనియన్ నాయ కులుమంజుల కవిత, గ్రామ పంచాయితీ యూనియన్ పుల్లన్న,రామస్వామి, ఎల్లయ్య, రాముడు, విరాట్, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి వాసులను హత్య చేసిన నిందితులను ఏపీ ప్రభుత్వం అరెస్టు చేయాలి

మాట్లాడుతున్న ఎం.ఎ.ఖాదర్ పాష

వనపర్తి టౌన్,మార్చి 16 ప్రభాత వార్త: వనపర్తి పట్టణానికి చెందిన వారిని కర్నూలులో కత్తులతో అతి కిరాతంగా హత్య చేసిన నింది తులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి వారిని జైలుకు పంపాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్య క్షులు ఎం.ఎఖాదర్ పాష, ఉపాధ్య క్షులు బాలకృష్ణ, టౌన్ అధ్యక్షులు రఘునాయుడు విలేకర్ల కు తెలి పారు. వనపర్తికి చెందిన రమాదేవి, వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె రుక్మిణి వివాహం కర్నూలు వాసి అయిన ప్రసాద్, కృష్ణవేణి దంపతులు కుమా రుడు శ్రవణ్‌తో ఇటీవల వివాహం జరిగింది. తదుపరి అమ్మాయిని అత్తారింటికి సాగనంపడానికి వెళితే అల్లుడు శ్రవణ్ భార్యను, అత్తను, మామను కిరాతంగా కత్తులతో దాడి చేసాడు, వీరిలో భార్య, అత్త చని పోగా మామ కొనప్రాణాలతో కర్నూలు జనరల్ హాస్పిటల్ లో ప్రాణాలతో పోరాడుతున్నాడని అన్నారు. వీరిపై ఆంధ్ర ప్రదేశ్ కఠినంగా శిక్షించి వారిని జైలుకు పంపాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్,మార్చి 16 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మ య్య ఫంక్షన్ హాల్‌లో ప్రసన్న మెడికల్ అండ్ వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ఈసీజీ రక్త పరీక్షలు 2డీ కో మొదలైన ఉచితంగా చేయడం జరిగింది. 200మందికి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.టీహెచ్ రమ్య, డా.వి.వెంకటాచలం, డా.సిద్దార్థ్‌లు సేవలందించారు. ఈ కార్యక్ర మంలో మేనేజర్ వెంకట్, నారాయణ పూరి, సురేష్ శెట్టి, సుబ్రహ్మణ్యం, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రవి, ప్రణీత, హరీష్, నరసింహస్వామి, దాచ సంతోష్,గోవిందు గుప్తా, రజిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తికి ప్రశ్నాపత్రాల లీకేజీ మరకంటించిన టీచర్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

వనపర్తి టౌన్,మార్చి 16 ప్రభాతవార్త: వనపర్తికి టీఎస్ పీఎస్సీ ప్రశ్నా పత్రం లేకేజీ మరకంటించిన ఉపాధ్యాయుని రేణుక ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని ఏఐఎఐస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ గతం ఎన్నడూ రాష్ట్రంలో వనపర్తి కి ఇంతటి చెడ్డపేరు రాలేదని అన్నారు. ఉపాధ్యాయుని గా బాద్యతాయుత స్థానంలో ఉండి పేపర్ లీకేజీ అక్రమాలకు పాల్పడడం క్షమార్హం కాదని అన్నారు. పేపర్ ను అభ్యర్థులకు రూ.లక్షలకు అమ్ముకోవడమే కాక, వన పర్తిలోనే ఆ ప్రశ్నపత్రం ఆధారంగా పరీక్షలకు అభ్యర్థులను సిద్దం చేయ డం విచిత్రమని అన్నారు. పరీక్షల్లో పిల్లలు తప్పు చేస్తే దండించవలసిన స్థానంలో ఉండి,ఆమె పేపర్ లీక్ చేయడం బాధాకరమని, టీచర్ గా కొన సాగే అర్హత ఆమెకు లేదని అన్నారు.పిల్లలకు విలువలు ఎలా నేర్పు తారని ప్రశ్నించారు. టీఎస్ పీఎస్సీ లె ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన, విధు ల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు ప్రసాద్, భానుసాగర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గురుకుల సెట్ దరఖాస్తుకు ఈనెల 20 చివరి తేదీ

వనపర్తి టౌన్,మార్చి16 ప్రభాతవార్త: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కులాల్లో 5వ తరగతి లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 20వ తేదీ ఆఖరి తేది అని, ఎవరైతే అప్లయ్ చేసుకోలేదో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సాంఘీక సంక్షేమ గురుకుల ఆర్‌సీఓ మహబూ బ్‌నగర్ (ఈస్ట్) కె.వనజ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తర గతిచదువుతున్న విద్యార్థులకు 5వతరగతిలో ప్రవేశం కొరకు పరీక్ష రాయ ల్సి ఉంటుందని,అందుకు గడువుపెంచినందుకు ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఈనెల 23వ తేదీన ఉంటుందని తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ మహిళ మృతి

మృతి చెందిన యాదమ్మ

పెద్దమందడి,మార్చి 16 ప్రభాతవార్త: నిర్లక్ష్యం అ జాగ్రత్తతో ట్రాక్టర్ నడు పుతూ మహిళను డీ కొట్ట డంతో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన వెల్టూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీ సుల వివరాల ప్రకారం బుధవారం వెల్టూరు గ్రామ వేణుగోపాలస్వామి సముద్రం నుండి ఒండ్రు మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనివాసులు చెరువు కట్టపై అజా గ్రత్తగా నడుపుతూ రోజువారి కూలీ పనికి మేస్త్రీ బాలస్వామి వెంట యాద మ్మ ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో యాదమ్మకు తీవ్రగాయాలు అయ్యాయి. బాదితురాలును మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని ఎస్సై హరి ప్రసాద్ తెలిపారు.మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా వనమహోత్సవ వేడుకలు

వెల్దండ, మార్చి16 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంతో పాటు రాచూర్, కొట్ర గ్రామాల్లో వనమహోత్సవ వేడుకలను గురువారం గ్రామస్తులు ఉల్లా సంగా కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి అక్కడ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వంటావార్పు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల అధ్యక్షులు ఉప్పుఆంజనేయులు, పీఆర్ఓమిర్యాల రాజయ్య, ఆర్య వైశ్య సోదరులు బచ్చు సత్యం, పూరి రమేష్, ఉప్పు శ్రీను, బాదం పాండు, బిక్కుమండ్ల శ్రీను, పద్మ, జ్యోతి, లక్ష్మి, కృష్ణవేణి, సక్కుభాయి ఉన్నారు.

వన మహోత్సవ వేడుకల్లో ఆర్యవైశ్య బంధు మిత్రులు

ప్రశ్నాపత్రాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి

●ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీశ్ ●ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన..

వనపర్తి టౌన్,మార్చి 16 ప్రభాతవార్త: రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకం చేసిన టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ ఉదంతాన్ని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు లేకుండా చేసి సీఎం కేసీఆర్ ఒక తరం విద్యార్థుల జీవితాలను నాశనం చేసాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం అని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్, 2017 పీఆర్‌సీ నివేదిక ప్రకారం 1,91,126 ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కాడని అన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 9ఏళ్ల తరువాత ఆదార బాధరగా ఒకటేసారి 17ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ నిరుద్యోగులు ఈ నోటిఫికేషన్లు చూసి లక్షల రూపాయాలు ఖర్చు చేసుకొని కచింగులకు వెళ్తు ప్రిపేర్ అవుతుంటే ఒకటేసారి టీఎస్‌పీఎస్‌సీ లో ప్రశ్న పత్రాల లీకేజీతో నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టారు. టీఎస్ పీఎస్‌సీ, ప్రభుత్వం కుమ్మక్కై వందల కోట్ల రూపాయలు దండుకునే ప్రయత్నం చేశారని అన్నారు. దాదాపు 35లక్షల మంది నిరుద్యోగ యువత ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈప్రభుత్వం ఉంటే ఎంత పోతే ఎంతని మండిపడ్డారు. ఇప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన ప్రశ్న పత్రాలు అమ్ముకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత అసమర్థ చెత్త ముఖ్యమంత్రి వలన నిరుద్యోగుల బతుకులు ఆగమౌతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు టీఎస్‌పీఎస్‌సీ లో ప్రశ్నాపత్రాల లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి, ప్రశ్నా పత్రాల లీకేజీకి నైతిక బాద్యత వహిస్తూ సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు. టీఎస్ పీఎస్‌సీ చైర్మెన్ ను తొలగించాలని, మొత్తం ప్రక్షాళన చేయాలని, మొతనతం ఎన్ని పరీక్షల పేపర్లు లీకేజీ

రోడ్డుపై ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

చేశారో ఆయా పరీక్షలను మొత్తం రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రశ్నా ప్రతాలు లీకేజీ చేసి అమ్ముకుంటున్న వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ, సాయి శివ, మణి, సురేష్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుబాటుకు మహిళ గొర్రెల కాపరి మృతి

పిడుగుపాటుకు మృతి చెందిన వంగూరు లక్ష్మీ

వనపర్తి ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో గురువారం మధ్యహ్నం కురిసిన అకాల వర్షానికి వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన మహిళ గొర్రెల కాపరి వంగూరు లక్ష్మీ పిడుగుపాటుకు గురై మృతి చెందింది. భర్త వంగూరు బాలయ్యతో కలిసి ఇటీవల గొర్రెలను మేపుకోవడానికి వారు పెంచికలపాడు గ్రామానికి వెళ్లారు.గురువారం అకస్మాతుగా వర్షాలు రావడంతో అక్కడే ఉన్న వంగూరు లక్ష్మీ పిడుగుపాటుకు గురై మృతి చెందింది. పిడుగు పాటు సమయంలో భర్త, కుమారుడు కూడా సమీపంలో నే ఉన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో డీఐట్ కాల్వ భూముల సర్వే

డీఠి కాల్వ భూముల సర్వే చేస్తున్న సర్వేయర్లు

పాన్‌గల్,మార్చి 16 ప్రభాతవార్త: గత 6సంవత్సరాల క్రితం ఎంజె 6డీ కాల్వలో భూములు కోల్పో యిన రైతుల కోరిక మేరకు తక్ష ణం భూములు సర్వే చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మె ల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశిం చారు.గురువారం ఎమ్మెల్యే ఆదేశానుసారం సర్వేయర్లు అబ్దుల్ అహ్మద్, మయినుద్దీన్ లతో పాటు భూపరిపాలన శాఖ ప్రత్యేక తహసిల్దార్ మల్లికార్జున్‌లు గ్రామానికి చేరుకొని భూములు సర్వే చేశారు. కాగా దాదాపు 135మంది రైతులు కాల్వల్లో భూములు కోల్పోయారని ఆరు సంవత్సరాలు గడుస్తున్న నష్టపరిహారం అందకపోవడంతో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సర్వే చేసి తగు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట జూనియర్ అసిస్టెంట్ రాశే ఖర్,నీటిపారుదల ఏఈ వెంకటేష్ యాదవ్, మాధవరావుపల్లి సర్పంచ్ సునిత రామచంద్ర, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రొడ్డ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు శేఖర్,గురువయ్య, వెంకటయ్య, రైతులు సురేందర్‌రెడ్డి, నరసింహ, కురు మయ్య, మద్దిలేటి, ప్రతాపరెడ్డి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ముందస్తు చర్యలతో తప్పిన ప్రమాదం

తరగతి గదిలో పైకప్పు పెచ్చులూడిన దృశ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణం లో బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో గురువారం ఉద యం పైకప్పు పెచ్చులూడి క్రింద పడ్డాయని, ప్రమాదాన్ని ముందే ఊహించి విద్యార్థులను ఇతర గదు ల్లోకి తరలించడం ద్వారా పెద్ద ప్రమాదం తప్పిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ తెలిపారు. గత పది రోజుల క్రితమే వసతి గృహాన్ని తనిఖీ చేసి భవన స్థితిగతులను పరిశీలించి తరగతి గదుల నుంచి విద్యార్థులను వేరే తరగతి గది లోకి మార్చడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులను ఎవరిని కూడా ఆ గదిలోకి వెళ్లనీయడం లేదని, గతంలో చదువు కొని వెళ్లిపోయిన విద్యార్థుల పాత పుస్తకాలు మాత్రమే గదిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఏఈ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించి గదుల మరమ్మత్తుల నిర్మాణానికి కావాల్సిన రూ.8 లక్షల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్య దర్శికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి భవన స్థితిగతులను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేకుండా ముందస్తుగానే వీలైనంత వరకు వేరే గదిలోకి మార్చడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఏబీసీడీఓ శ్రీధర్‌జీ, వసతి గృహ వార్డెన్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి

ఇటిక్యాల,మార్చి 16 ప్రభాతవార్త: ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు గురు వారం అసెంబ్లీ కార్యాలయ అధికారుల నుండి నియామకపత్రం అందుకు న్నారు. ఎమ్మెల్యేల కోటాకింద ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముగ్గురుని ప్రకటించగా అందులో భాగంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డిని ఎంపిక చేయగా ఈనెల 9న ఆయన ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఇతర పార్టీలకు చెందినవారు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో గురువారం అసెంబ్లీ కార్యాలయంలోని సంబంధిత అధికారులు ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అందులో భాగంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాం రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికై నియామక పత్రం అందుకోవడంతో అలంపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, చల్లా అభిమానులు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, నిరంజ న్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అలాగే ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞ తలు తెలుపుతూ హర్షంవ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

వీపనగండ్ల,మార్చి 16 ప్రభాతవార్త: మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల సంగ్రామ యాత్ర 12వ రోజు వీపనగండ్ల మండల కేంద్రంలో మీసాల నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాట్లా డుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టుకున్న బీజేపీ పార్టీ 9సంవత్సరాలు గడుస్తున్న ఇంకా వర్గీకరణ మీద ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణమని విమ ర్శించారు. మాదిగలు అంటే చిన్న చూపుగా చూస్తున్న బీజేపీ పార్టీకి రాబోయే రోజుల్లో తగినబుద్ధి చెప్పే రోజులుదగ్గర్లోనే ఉన్నాయని అన్నా రు. వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై నిరస నగా ఈ మాదిగల సంగ్రామ యాత్ర కొనసాగుతుందని అన్నారు. జాతి భవిషత్ కోసం జరిగే ఈ సంగ్రామ యాత్రలో అందరు పాల్గొని ఏప్రిల్ 4న జరగబోయే హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారి దిగ్భంది కార్యక్రమాన్ని పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి

కోరారు. అనంతరం ఆటపాటలతో డప్పు కళాకారులు ప్రజలు ఎంతగానో ఆర్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పీ జిల్లా ఇంచార్జీ మంద నరసింహ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్‌రాజనగరం రాజేష్ మాదిగ, పరమే ష్, కలమురి కురుమయ్య, మీసాల సహదేవుడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మాజీద్ నిర్మాణ పనులు వెంటనే ఆపాలి

వనపర్తి టౌన్,మార్చి 16 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో మైనార్టీ జనాభ ప్రాతిపదకన కన్న 15పెద్ద పెద్ద మసీదులు ఉన్నాయి. ఇక్కడ దాదాపు హిందువుల గృహాలు తప్ప మైనార్టీకి సంబందించిన ఇల్లు ఒక్కటి కూడా లేదు. ఇప్పటికే ఎంతో మంది ఆ స్థలంలోకి చాలా మంది వస్తున్నారు, పోతున్నారు,గుమికుడుకుంటున్నారని దాంతో కాలనీ వాసు లు భయందోళనకు గురికావడం జరుగుతుందని హిందూవాహిని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానికి సమీ పాన ఒక పెద్ద స్కూల్ కూడా ఉందని, గతంలో కూడా ఎన్నో సార్లు ఉన్నత అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గతం లో అధికారులు అది ఇంట్రెస్ట్ ఏరియా కావున ఇలాంటి ప్రార్థన మంది రాలకు అనుమతులు ఇవ్వడం జరగదని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగిందని అన్నారు. మళ్లీ ఇప్పుడు అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని కాలనీవాసులు, మిందూవాహిని పట్టణ శాఖ తరుపున దీన్ని తీవ్రంగా ఖండించారు. కాలనీవాసుల ప్రశాంతమైనవాతావరణంలో ఇలాం టి వాటికి మతపరమైన వాటిని నిర్మాణాలు ఎటువంటివి చేపట్ట కూడ దని, ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని, డిప్యూటీ ఇంజనీర్ సూర్య

డిప్యూటీ ఇంజనీర్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు, హిందూవాహిని కార్యకర్తలు

నారాయణకు పెద్దఎత్తున కాలనీవాసులు, మిందూవాహిని కార్య కర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, రాము,సురేష్,రాములు,వెంకటస్వామి,శ్రీను,తిరుపతి, సుభాష్, నాగన్న, నరేందర్‌గౌడ్, వేణు,భాస్కర్, నరసింహ,సంపత్, పెద్దఎత్తున హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వనపర్తి టౌన్,మార్చి16 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో సీఐటీయు జిల్లా కార్యాలయంలో కేంద్రబీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయు నాయకులు కోరారు. వనపర్తి మండల సదస్సు గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని రైతులకు పండించిన పంటకు మద్దతు ధర, పెట్టుబడి ఖర్చు పోను 50% అదనంగా స్వామి నాథన్ కమీషన్ సిఫారసులు ప్రకా రం హామీ ఇచ్చిన మోదీ అమలు చేయడం లేదని విమర్శించారు. ఉపాధి కూలీలకు రోజు రూ.600 కూలీ ఇవ్వాలని, రెండు వందల రోజులు పని కల్పించాలని అన్నారు.మున్సిపల్ పట్టణాలకు ఉపాధిని విస్తరింపజేయా లని డిమాండ్ చేశారు.ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయా

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

లని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,ఇ ంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, పెరి గిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. సంపన్నులపై సంపద పన్నువేసి పేదలపై పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, గోపాలకృష్ణ, ఎ.కృష్ణయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మొగిలి సత్యారెడ్డి..దారి ఎటు?

◆ అసమ్మతి వర్గం వైపా.. ◆ మాజీ మంత్రి చిన్నారెడ్డి వైపా..!

పెద్దమందడి,మార్చి 16 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ఉద్యమినేత గా పనిచేసి ఆ పార్టీ సిద్దాంతాలు నాయకుల ఒంటెద్దు పోకడలు నచ్చక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

ఎమ్మెల్సీగా ఎన్నికైనా చల్లా వెంకటరామిరెడ్డిని అభినందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

మంత్రి నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చల్లా వెంకటరామిరెడ్డి

వనపర్తి ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త: తెలంగాణ శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైనాల అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఇటీవల తెలంగాణ శాసనమండలి సభ్యునిగా నామేషన్ దాఖలు చేసి గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో నిరంజన్‌రెడ్డిని చల్లా వెంకటరామిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి చల్లాను అభినందించి స్వీటు తనిపించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన రైతులు దుర్గయ్య, రామస్వామిల కుటుంబాలను ఆదుకోవాలని, వెంటనే ప్రభుత్వం ఒక్కొ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం పోషిస్తున్న ఆ కుటుంబంలోని పెద్దలు మృతి చెందడం వలన ఆ కుటుంబాలు రోడ్డునపడ్డాయని, ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కుటుంబాల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబాలకుఅండగా నిలువాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయేందర్‌రెడ్డి,వెంకటయ్యగౌడ్,నంబుఇస్తారి, ఐలెన్ తదితరులు ఉన్నారు.

శిశువులకు అంగన్‌వాడీ కేంద్రాలు సురక్షితం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల్లో చక్కటి పోషకాహారం అందిస్తున్నామని, గర్భిణీ స్త్రీలకు రోజు భోజనాలు, గుడ్డుతో పాటు పోషకాహారం అందిస్తున్నామని అంగన్‌వాడీ జిల్లా డిడబ్ల్యూ వెంకటలక్ష్మి అన్నారు.తాడూర్ మండలంఅల్లాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ సెక్టార్ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు చక్కగా నడుస్తున్నాయని, పిల్లలను ఆటపాటలతో అలరిస్తున్నారని, సెంటర్‌లో పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు తీసుకొని రావాలని, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు చక్కటి ఆటవస్తువులు ఏర్పాటు చేశామని, భోజనానికి సంబంధించిన కూరగాయలు కూడా అంగన్‌వాడీ కేంద్రాల్లో గార్డింగ్ చేసి పండిస్తున్నామని, గ్రామానికి మంచి ఆదర్శ సెంటర్‌గా అంగన్‌వాడీలు నడుస్తున్నాయన్నారు. ఆన్‌లైన్ అయినందున టీచర్లు,ఆయాలు సమయపాలన పాటించాలని, వేసవికాలం కావడంతో పిల్లలపై తగిన శ్రద్ద తీసుకోవాలనిఆమె అన్నారు.అల్లాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ మోడల్ సెంటర్‌గా తయారు చేయడంలో గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎంతో శ్రద్ద తీసుకున్నారని, అదే విధంగా వివిధ గ్రామాల్లో కూడా ప్రజలు భాగస్వాములు కావడానికి ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రామకృష్ణ, సీడీపీఓ సంగీత, సూపర్‌వైజర్ వనజ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

ఘనంగా పోట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ భవన్‌లో కల్వకుర్తి వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు, వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు చిదిరే శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ ఇరువెంటి రమేష్, జిల్లా అధికారులు గుగ్గిళ్ల శంకర్, దాచేపల్లి మనోహర్, ఉపాధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూర్ కృష్ణయ్య,వాసవీక్లబ్ ప్రధానకార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్ తదితరులు ఉన్నారు.

ప్రమాద సంఘటనపై కేసు నమోదు

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న సయ్యద్ రహీం ఈ నెల 12న మాడ్గులకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా భైరాపూర్ గ్రామ శివారులో వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ప్రమాదంలో సయ్యద్ రహీం తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఒవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం బాధితుడు సోదరుడు యూసుఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఇటిక్యాల,మార్చి 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను గురువారం డిఐజి స్వాతి లక్రా పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను ప్రత్యేకంగా పరిశీలించి సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కమాండెంట్ రాంప్రకాష్‌ను ఆదేశించారు. అదేవిధంగా పలు కార్యక్రమాలపై కమాండెంట్‌తో సమీక్షించారు. అనంతరం పటాలంలో మామిడి మొక్కను నాటారు. అంతేకాక పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సాంబశివరావు,అనిల్‌కుమార్, రిజర్వు ఎస్సైలు రాజారావు, రమేష్‌బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గండీడ్,మార్చి 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని సల్కర్‌పేట గ్రామం సమీపంలో గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు సర్కార్పేట్ గ్రామ సమీపంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ పట్టుకుని విచారణ చేయగా సర్కార్పేట్ గ్రామానికి చెందిన తిరుపతయ్య ట్రాక్టర్‌గా గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సైదయ్య తెలిపారు. మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్సై సైదయ్య తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ

నవాబ్‌పేట,మార్చి 16 ప్రభాతవార్త : మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఇప్పటూర్ సోలార్ విద్యుత్ వారు యాజమాన్యం మురళి, నరేష్‌ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోళ్ల నర్సింహులు, ఉపాధ్యాయబృందం, సర్పంచ్ అబ్బుల్లా గౌసియాబేగం, ఉపసర్పంచ్ రవికిరణ్, ఎంపిటిసి నవనీత్‌రావు, మండల ఫొటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవేందర్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా చిట్టెం సుచరిత జన్మదిన వేడుకలు

మక్తల్,మార్చి 16 ప్రభాతవార్త: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమ్మడి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత జన్మదిన వేడుకలను గురువారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్‌గౌడ్ తదితరులు గజమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుకోవాలని వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ప్రజాజీవితలో వారికి భగవంతుడు మరింత శక్తిని ఇచ్చి ఈ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం చిట్టెం సుచరితకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ శ్రేణులు, ఉట్కూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ధర్మరాజు,కతలప్ప అన్నదమ్ములు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఘనంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- అనాథాశ్రమం,అంధుల ఆశ్రమ పాఠశాలలో పుట్టిన రోజువేడుకలు
- అన్నదానం, పండ్లు, దుప్పట్ల పంపిణీ
- హన్వాడలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ
- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- పాల్గొన్న మంత్రి సతీమణి వి.శారద, ప్రజా ప్రతినిధులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి16 ప్రభాతవార్త: రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ జన్మదినం సందర్భంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు జరిగాయి. పలుచోట్ల మంత్రి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, అభిమానులు కేక్ కటిచేసి సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని ఎనుగొండలో ఉన్న అనాథాశ్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే సతీమణి వి. శారద కేక్ కటిచేశారు. విద్యార్థులకు పండ్లు, దుప్పట్లు, హీటర్లు పంపణీ చేశారు. అనంతరం పిల్లలమర్రి రోడ్డులో ఉన్న అందులో ఆశ్రమ పాఠశాలలో జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్,మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు,ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు మంత్రి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కటిచేసి విద్యార్థులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి వి.శారద పట్టణంలో శ్రీనివాస కాలనీ శివాలయంలో,బస్టాండ్ వద్ద ఉన్న ఎల్లమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో ఉన్న రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సతీమణి వి.శారద ప్రారంభించారు.రక్తదానం చేసినవారికిఆమె ప్రశంసా పత్రాలుఅందజేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్‌నటరాజ్, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రాషద్ పాల్గొన్నారు.

శాంతా నారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ: మంత్రి పుట్టినరోజు సందర్భంగా హన్వాడ మండల కేంద్రంలోని రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి సతీమణి వి.శారద హన్వాడ మండల కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు శాంతా నారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల మధ్య కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపిబాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటయ్య, వైస్ ఛైర్మన్‌కృష్ణయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, పార్టీ నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు: మంత్రి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని న్యూటౌన్, క్లాక్‌టవర్,వీరన్నపేట డబుల్ బెడ్‌రూమ్ కాలనీల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి శారదతో పాటు కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్లు,మెడికల్ కిట్లు, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లుపంపిణీ శాంతానారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ శ్రీహిత పాలకొండలోని శిరిడీ సాయిబాబా ఆలయంలో మంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం పేదలు, వృద్ధులకు దుప్పట్లు, మెడికల్ కిట్లను పంపిణ చేశారు. వెంకటేశ్వర కాలనీలోని శిరిడీ సాయి బాబా గుడిలోనూ ఆమె ప్రత్యేక పూజలు చేసి పేదలకు దుప్పట్లను మెడికల్ కిట్లను అందజేవారు. తెలంగాణ చౌరస్తాలోని మోడ్రన్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు శ్రీహిత ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేసి రాబోయే పరీక్షలకు వారికి బెస్ట్ ఆఫ్‌లక్ తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్,టిఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణ లేని మాజీ మంత్రి చిన్నారెడ్డి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేయలేదు..వెళ్లేవారిని అడ్డుకున్నారు!
- క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ నుండి చిన్నారెడ్డిని వెంటనే తొలగించాలి
- వనపర్తి కాంగ్రెస్ టికెట్ బిసీలకు కేటాయించాలి
- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని చిన్నారెడ్డి స్వచ్ఛందంగా తప్పుకోవాలి
- విలేకరుల సమావేశంలో వనపర్తి కాంగ్రెస్ అసమ్మతి నేతలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డీసీసీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్

వనపర్తి ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త: క్రమశిక్షణ లేని మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మెన్ పదవి నుండి వెంటనే తొలగించి కాంగ్రెస్ పార్టీని కాపాడాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అసమ్మత్తి నేతలు కోరారు. గురు వారం వనపర్తి లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హర్ష వర్ధన్‌రెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి చిన్నారెడ్డి వని చేయలేదని ప్రచారం చేసే వారిని సైతం అడ్డుకున్నారని మాజీ బీసీసీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో హర్ష వర్ధన్‌రెడ్డి కోసం కనీసం ఏజెంట్ ను కూడా నియమించలేదని ఒక్క ఉపాధ్యాయుడికి కూడా హర్షవర్ధన్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేయలేదని వారు పేర్కొన్నారు. ఇంతటి అవలక్షణాలు ఉన్న చిన్నారెడ్డి ని ఎలా క్రమ శిక్షణ కమిటీకి చైర్మెన్‌గా కొనసాగిస్తారని వారు ప్రశ్నించారు. కేవలం కొంతమందిని వెంట పెట్టుకొని గ్రామాల్లో చిన్నారెడ్డి యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూసి వనపర్తి నియోజకవర్గంలో ప్రజలు నవ్వుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వారికి అవకాశం కల్పించి హుందాతనంగా నియోజ కవర్గ ఇంచార్జీ బాధ్యతల నుండి తప్పుకోవాలని ఈసారి బీసీ లకు అవకాశాన్ని కల్పించాలని వారు కోరారు. మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డిని చూసి కొద్ది కాకపోయిన కొద్దిగా నైనా చిన్నారెడ్డి నేర్చుకోవాలని గతంలో బీసీ నేత కందూరు నారా యణ భార్య కందూరు లావణ్యకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని వారు గుర్తు చేశారు. ప్రతి సారినాది ఇదే చివరి పోటీ అని అసెంబ్లీ ఎన్ని కలకు వచ్చే రూ.15కోట్లను దిగమింగేందుకు చిన్నారెడ్డి అలవాటు పడ్డారని వారు ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే క్రమశిక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని భార్య పిల్లలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టప డితే తమను గుర్తించకపోగా పార్టీలో ఎదగనీయ కుండా అడ్డుపడ్డావని చిన్నారెడ్డి పై అసమ్మతి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవంగా అసెంబ్లీ అభ్య ర్థిగా పోటీ నుండి తప్పుకొని బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లు బ్రహ్మచారి, రాధకృష్ణ, మధుగౌడ్, వెంకటేష్, మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్ సతీష్, బాలరాజు తదితరులు ఉన్నారు.

సీఐ శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకులు

పెద్దమందడి,మార్చి16 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామానికి చెందిన మన ఊరు మన బాధ్యత అనే వాట్సప్ గ్రూపులో ఫిబ్రవరి 22న ఎవరో మంత్రి నిరంజన్ రెడ్డి కి వ్యతిరేకంగా అక్రమ ఆస్తులు, కబ్జాల చిట్టా గురించి ఒక వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోను ఉద్దేశించి శివ యాదవ్ ఆ వీడియోని ఉద్దేశించి మంత్రి పై ఇలాంటి వీడియోలు పెట్టడం సరికాదని శివ తెలిపారు. దీన్ని సహించని ఆ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సీవ్ శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడంతోనే అగ్రకుల అహంకారంతో రెచ్చిపోయిన శ్రీనివాస్‌రెడ్డి ఏం రా లం...కొడకా మంత్రి మీదనే పోస్టులు పెడతావా అంటూ పోలీస్ స్టేషన్ లోనే విచక్షణ రహితంగా ఫిర్యాదులపై ఒక గంటపాటు దాడి చేశారు. దాంతో పిరుదులు రక్తం గడ్డకట్టిపోయి చిట్టిపోయి ఒక 15-20రోజులు పడుకోలేని, నిద్రపోలేని స్థితిలోకి మార్చి వేశాడు. జడ్జి ముందు దాడి చేసిన విషయాలు చెప్పకుండా బెదిరించి చెబితే నిన్ను నీ కుటుంబ సభ్యులను ఎన్కౌంటర్ చేస్తానని సీఐ హుకుం జారీ చేశాడు. అనంతరం సీఐ శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి నిరంజన్‌రెడ్డికి ఫోన్ చేసి క్షమాపణ చెప్పమని కోరాడు లైన్‌లోకి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డి తెలివి ఎవని అబ్బ సొత్తు కాదు అంటూ సెలవు ఇచ్చాడు. అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశాడు. ఒకరోజు జైల్లో ఉండి బెయిల్ పై విడుదల అయ్యాడు. సంఘటనపై మానవ హక్కుల వేదిక, డీజీపీ, డీఎస్పీ, ఎస్ఐ, ఎస్పీ, నేషనల్ కమీషనర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఢిల్లీ వారిని కలిసి ఫిర్యాదు చేసి దాదాపు నెలరోజులైన ఎలాంటి న్యాయం జరగలేదు. ఈ సందర్భంగా కుల అసమానతల పోరాట సమితి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పై వివరాలను తెలుసుకున్నారు. ఒకవైపు దళిత, పీడీత ప్రజలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడు స్పందించని పోలీసులు, ఇంత హుటాహుటిన స్పందించి శివ యాదవ్ పై దాడి చేసి జైలుకు పంపించడానికి మంత్రి బాద్యుడు కాదా. సోషల్ మీడియా లో ఎవరో వీడియో పోస్ట్ చేస్తే దానికి బాద్యుడు శివయాదవ్ ఎలా అవుతాడో మంత్రికి తెలియదు అనుకోవాలా? దేశం, రాష్ట్రంలో బీజేపీ దాన్ని ఉన్మాదం గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ మీరు రాష్ట్రంలో చేస్తున్నది కూడా ఒకటే కాదా, బీజేపీ బీఆర్ఎస్ కి తేడా ఏమీ లేదు. ఈ దాడి వెన కాల మంత్రి నిరంజన్ రెడ్డి ఉన్నట్లు బాధిత కుటంబ సభ్యులు తెలుపుతున్నారు. కావున శివ యాదవ్ పై దాడి చేసిన సీఐ శ్రీనివాస్ పై కేసులు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు మంత్రి నిరంజన్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జె.చక్రవర్తి, వనపర్తి జిల్లా కన్వీనర్ ఈరపాగ గోవిందు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరీ కమిటీ సంఘం నాయకులు గంధం నాగరాజు, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్ర మోహన్ కృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు శివ యాదవ్, రాములు యాదవ్, నాగమ్మ, రజిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బడుగులకు రాజ్యాధికారం

అధికారంలోకి వస్తే భూమిలేని ప్రతి రైతుకు ఎకరా భూమి ఇస్తాం : రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

తెల్కపల్లి,మార్చి 16 ప్రభాతవార్త: బహుజనసమాజ్ పార్టీతోనే బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజ్యాధికార సమానత్వం సాధ్యమని తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం తెల్కపల్లి మండలంలోని జమిస్తాపూర్, కారువంగా,నడిగడ్డ,గట్టురాయిపాకుల, గౌతంపల్లి, తెలకపల్లి, పెద్దపల్లి, బొప్పల్లి తదితర గ్రామాలలో వారువిస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారమని ఆదరించి గెలిపించుకోవాలని కోరారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే భూమిలేని ప్రతి రైతుకు ఎకరం భూమి ఇస్తామని అన్నారు. కఠిన రాజ్యాల పోయి బహుజనుల రాజ్యం రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్,అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ఇంఛార్జి అంతటి నాగన్న, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రాములమ్మ, మహిళా నాయకులు మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్, జిల్లా, మండల, గ్రామాలు, బీఎస్పీ నాయకులు, ప్రజలు పాలొన్నారు.

స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి16 ప్రభాతవార్త: స్వచ్ఛోత్సవ్-2023లో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డుపై అవగాహన కార్యక్రమాన్ని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అధ్యక్షతన నిర్వహించారు. పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల్లో చేయాల్సినటువంటి కార్యాచరణ అవార్డునకు వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడి చెత్త ద్వారా సేంద్రీయ ఎవరుల తయారు చేయడం వంటి విభాగాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుంచి ఆసక్తి గల వారు ఈ నెల 22వ తేదీ లోపు పురపాలక సంఘం కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలనిన్నారు. ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున అవార్డులను అందిస్తామన్నారు. ప్రతి వార్డు యందు మార్చి 25,2023 లోపు స్వయం సహాయక సంఘం మహిళల